క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

తనకల్లు: తవళం పంచాయితీ మార్పురివాండ్ల పల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీత సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో మరోసారి జగనన్న సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి తమవంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు జనార్ధన్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత శ్రమదానం



రోడ్డుపై గుంతలను పూడ్చుతున్న యువకులు

చెన్నేకొత్తపల్లి: నాగసముద్రం పంచాయతీ సర్పంచ్ సుధారాణి భర్త ఓబులేసుతో పాటు మరో ముగ్గురు యువకులు శ్రమదానం చేసి ఆదర్శంగా నిలిచారు. శుక్రవారం ఎన్ఎస్ గేట్ నుంచి ధర్మవరం వెళ్లే రహదారిలో నాగసముద్రం బస్టాండ్ వద్ద ఏర్పడిన గుంతలను సిమెంట్‌తో పూడ్చివేశారు. రహదారికి మరమ్మతులు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు నాగరాజు, నాగేంద్ర, తలారి పోతలయ్యను వాహనదారులు అభినందించారు.

పుట్టపర్తిలో ఎగిరేది మళ్లీ వైఎస్సార్ సీపీ జెండానే



ఎన్నికల ప్రచారంలో దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: పుట్టపర్తిలో ఎగిరేది మళ్లీ వైఎస్సార్ సీపీ జెండానే అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి అన్నారు. సానేవారిపల్లి, బసిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సర్పంచ్ కుళ్లాయప్ప, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, నాయకులు అరవిందరెడ్డి, పాపిరెడ్డి, రమణారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, కేశవ, బీ. రమణారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం, నార్సింపల్లికి చెందిన విష్ణువర్ధన్ నాయుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకుని విష్ణువర్ధన్ నాయుడు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దని, అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.

నల్లమాడ: దొన్నికోటకు చెందిన సహకార సంఘం డైరెక్టర్ గోపాల్‌నాయుడు సోదరుడు రమణప్పనాయుడు(55) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి రమణప్పనాయుడు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, నాగరాజు నాయుడు, బాలాజీనాయుడు, కమలాకర్‌నాయుడు, ఎన్.గోపాల్‌నాయుడు, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, అంజి, అశ్వర్థనాయుడు, ఆలం సాబ్ ఉన్నారు.

కేబుల్ అపహరణ

నల్లచెరువు: బొమ్మిరెడ్డిపల్లిలో గురువారం రాత్రి గ్రామంలోని 15 వ్యవసాయ బోర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం కేబుల్ చోరీకి గురైనట్లు గుర్తించిన రైతులు సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంక్షేమాభివృద్ధికి జగనన్నే మళ్లీ రావాలి



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 415 కుటుంబాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- టీడీపీ నుంచి 415 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం: రాష్ట్రంలో, సంక్షేమం అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 2వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 415 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారిలో బాగలేటి చంద్రశేఖర్, మోరం పురుషోత్తం, గంజికుంట దాసు, బీరే వెంకటేశ్, గొడ్డుమర్రి క్రిష్టప్ప, నారాయణప్ప, పోలంకి రమేష్, ఆర్వేటి ధనుంజయ, జనపాటి నాగరాజు, చెన్నా శ్రీరాములులతో పాటు 415 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో జగనన్న వెలుగులు నింపారన్నారు. పట్టణంలోని 2వ వార్డులో ఈ 5ఏళ్లలో నవరత్నాల ద్వారా రూ.31.20 కోట్లు, నియోజకవర్గం వ్యాప్తంగా రూ.3,200 కోట్లు నగదును జమ చేశామన్నారు. రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి గతంలో ఏ ఎమ్మెల్యే అయినా చేశారా అని ప్రశ్నించారు. నేతన్ననేస్తం ద్వారా చేనేత కార్మికులకు ఐదేళ్లలో రూ.1.20 లక్షల చొప్పున సాయం అందించామని తెలిపారు. టీడీపీ హయాంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున అందించినట్లు గుర్తు చేశా

స్థానికేతరుడికి టికెట్..

ధర్మవరంలో తనని ఎదుర్కొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్థానికేతరుడికి టిక్కెట్ ఇచ్చారని, అలాంటి వారు ప్రజలకు ఎప్పుడు సేవ చేస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నిరంతరం ప్రజల్లో ఉండి సేవ చేయడమే తన లక్ష్యమని, ఊపిరి ఉన్నంత వరకు పేదలకు సాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, పట్టణ సచివాలయా కన్వీనర్‌లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, పట్టణాధ్యక్షులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్‌లు పెణుజూరు నాగరాజు, గోరకాటి పురుషోత్తంరెడ్డి, అత్తార్ జిలాన్‌బాషా, జేసీబీ రమణ, గజ్జల శివ,లాలేనాయక్, శంకర తేజ, చింతా యల్లయ్య, నాయకులు దాసూనాయక్, చాంద్‌బాషా, చిల్లాభాస్కర్‌రెడ్డి. ఉడుముల రాము, బడన్నపల్లి కేశవరెడ్డి, గడ్డం రంగ, కాచర్ల అంజి, సిద్ధిరాజేష్, మేడాపురం సూరి, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, ఎస్పీబాష, చెలిమిపెద్దన్న, కత్తెపెద్దన్న, కాళంగి శీన, పరంధామిరెడ్డి, తీర్థాల వెంకటరమణ, తోపుదుర్తి వెంకటరాముడు, కోళ్లమొరం శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



నరసంపల్లిలో మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

- రాప్తాడులో 30 వేల ఓట్లతో గెలవబోతున్నాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: చంద్రబాబు ఎన్ని పార్టీలతో జత కట్టినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తప్పదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని సోమరవాండ్లపల్లి, నరసంపల్లి, బద్దలాపురం, యలకుంట్ల గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఉదయం 9 గంటలకు సోమరవాండ్లపల్లిలో ప్రారంభమైన ప్రచారం సాయంత్రం నాలుగు గంటలకు యలకుంట్లలో ముగిసింది. ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నుంచి 30 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమనిస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నరసంపల్లి, బద్దలాపురంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందినట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో రూ.3 వేల కోట్ల దాకా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. 20 వేల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని పేర్కొన్నారు. 17 వేల ఇళ్లు మంజూరు చేశామన్నారు. 10 వేల మంది మహిళా పాడి రైతుల కోసం అమ్మ డైయిరీ ఏర్పాటు చేశామన్నారు. పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు తీసుకొచ్చి.. నియోజకవర్గంలోని 90 శాతం చెరువులను నింపినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందించడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. సీఎం జగన్ సహకారంతో త్వరలోనే రామగిరి బంగారు గనులు తెరవబోతున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తాం

సార్వత్రిక ఎన్నికలు విజయ సాధించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల్లో సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ప్రకాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ హయాంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి భూమిపూజ చేయించామన్నారు. ఇందుకోసం ఇప్పటికే భూ సేకరణ పనులు, నిధులు కూడా సమకూర్చుకున్నట్లు తెలిపారు. కనగానపల్లి మండల పరిధిలో నిర్మిస్తున్న సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ సహకారంతో రిజర్వాయర్ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. అనుకున్న విధంగా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చేందుకు రూ.117 కోట్లు ఖర్చు చేసి పెన్నహోబిలం నుంచి పైపులైన్ ఏర్పాటు చేసి 110 గ్రామాలకు తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఇక గోళ్లపల్లి రిజర్వాయర్ నుంచి కూడా మరో 48 గ్రామాలకు తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి, నాయకులు సుధీర్‌రెడ్డి, నరసింహాగౌడ్, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతిప్రసాద్, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరక్టర్ ప్రభాకర్, నాయకులు నాగముని, వెంకటరాముడు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



శ్రీధర్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న విదేశీ మహిళ

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లాను ఏర్పాటు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్‌మాసాన గుడ్‌ఫ్రైడే రోజున శుక్రవారం సాయంత్రం సత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశ, విదేశీయులు సైతం దుద్దుకుంట ప్రచారానికి మద్దతు తెలపడం విశేషం. హిందూ ముస్లిం క్రైస్తవులు ఆయన అడుగులో అడుగు వేస్తూ సర్వమత దేవుళ్ల ఆశీస్సులు ఆశిస్తూ ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని స్టేట్‌బ్యాంకు దగ్గర మొదలుపెట్టిన ఎన్నికల ప్రచారం గోపురంవీధి, సాయి టవర్స్, బీఎస్ఎన్ఎల్ టవర్స్, చిత్రావతి బ్రిడ్జి సర్కిల్, గంగమ్మగుడి, హారతి ఘాట్, చిత్రవతిరోడ్, చిత్రావతి గుట్ట, ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మట్లాడుతూ శ్రీ సత్యసాయిబాబా ఆశయ సాధనను నెరవేరుస్తూ జిల్లా ఇచ్చిన జగనన్నను, అందుకు కృషి చేసిన తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి సంక్షేమం, ప్రతి గడపకూ చేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గుర్తించుకోవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. జెండాలు జతకట్టి మోసపూరిత వాగ్ధానాలకు జనంలోకి వస్తున్న చంద్రబాబు, పవన్‌బాబు, పల్లె బాబు, పువ్వు బాబులను తరిమికొట్టాలన్నారు. గుడ్ ఫ్రైడే రోజున విదేశీ మహిళలు జీసస్, సత్యసాయి ఆశీస్సులు శ్రీధర్‌రెడ్డిపై ఉండాలని బాబా ఫొటోలు ఇచ్చి ఆయనను ఆశీర్వదించడం పట్ల ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్దెత్తున పాల్గొన్నారు.

శ్రీధరన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కిషన్‌రెడ్డి

ఓడీచెరువు: పుట్టపర్తి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించుకునేందుకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని ఆయన తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం దిగువపల్లి, కుసుమవారిపల్లి, బత్తినపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి కనీసం మంచి చేయాలన్న ఆలోచన కూడా చేయని పల్లె కావాలా, ఒక్కసారి గెలిచిన శ్రీధరన్న శాశ్వతంగా కరువు పారదోలాలని గట్టి సంకల్పంతో 193 చెరువులకు నీళ్ల నింపాలని జీఓ తీసుకువచ్చిన శ్రీధరన్న కావాలా అంటూ ప్రజలకు తెలియజేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్‌రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, సర్పంచులు వెంకటరమణమ్మ, జగన్‌మోహన్‌చౌదరి, తొట్లి రంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్లూరి బయపరెడ్డి, పురుషోత్తమరెడ్డి, దిగువపల్లి నరసింహారెడ్డి, కుర్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

కొత్తచెరువు: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేద్దామని ఆపార్టీ మండల పరిశీలకుడు ,జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బండ్లపల్లి ఎర్రబల్లి, అప్పలవాండ్లపల్లి, చెన్నరాజులపల్లి, వన్నూరపల్లిల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. నాయకులు మాట్లాడుతూ జగనన్న ఎన్నికల హామీలను 99 శాతం అమలుచేశారన్నారు. ఎన్నికల్లో కలిసి పని చేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిప్పారెడ్డి, నాయకులు మున్వర్‌బాషా, రుప్లానాయక్, బ్యాళ్ల రామచంద్ర, కొడపగానిపల్లి నరసింహారెడ్డి , శంకర్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన కేతిరెడ్డిని గెలిపించుకుందాం



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ తెలిపారు. పట్టణంలోని సంజయ్‌నగర్ బ్రహ్మంగారి ఆలయం నుంచి శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని, ధర్మవరంలో కేతిరెడ్డి ఎమ్మెల్యే కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, కేతా లోకేష్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, నాయకులు రమాదేవి, కత్తె పెద్దన్న, బీరే కేశవ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

ముదిగుబ్బ: గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో తాగునీటి సమస్యలు, విద్యుత్ తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. ఆర్‌డీఓ వెంకటశివరాంరెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ నాగేషాచలరెడ్డి పాల్గొన్నారు.

బస్సుయాత్రకు తరలిరండి

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు మండలం నుంచి పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల కన్వీనర్ నర్సిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బస్సుయాత్ర శనివారం రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, ప్రజలు తరలిరావాలని కోరారు.

రవినాయక్‌కు డాక్టరేట్



అమడగూరు: కొట్టువారిపల్లికి చెందిన రవినాయక్‌కు శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇతడు రాజనీతిశాస్త్రం విభాగంలో సహాయ ఆచార్యులు డాక్టర్ చంద్రమౌళీ పర్యవేక్షణలో ఉపాధి హామీ పథకం- గిరిజనుల సాధికారత అనే అంశంపై పరిశోధన చేశారు. రవినాయక్ డాక్టరేట్ పొందడంపై తల్లిదండ్రులు భూక్యా కృష్ణానాయక్, నారాయణమ్మ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

తేరు మొద్దులకు పూజలు

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి రథోత్సవ(తేరు) గమనాన్ని నియంత్రించే సన్న మొద్దులకు అటవీశాఖ అధికారి రాయసం హరిప్రసాద్ ఇంటి వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం వాటిని తేరు వద్దకు తరలించారు. కార్యక్రమంలో సన్న మొద్దులు తయారు చేసిన శంకర్, నీరుగుట్టు గంగాధర్, పుల్లయ్య, నరేష్, వాల్మీకి కులపెద్దలు పాల్గొన్నారు.

పరాకాష్టకు 'పల్లె' ప్రచార పిచ్చి



టీడీపీ వారికే కండువాలు వేసి తమ పార్టీలో చేరినట్లు ప్రచారం చేస్తున్న దృశ్యం

ఓడీచెరువు: మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరింది. ఐదుగురు చేరితే ఏకంగా 30 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు సోషల్ మీడియాలో హోరెత్తించడమే ఇందుకు నిదర్శనం. వివరాల్లోకెళితే..వైఎస్సార్‌సీపీకి చెందిన నాగభూషణ(మల్లాపల్లి), నాగరాజు, వెంకటరమణ, రమణప్ప, వెంకటప్ప(వణుకువారిపల్లి) 30 కుటుంబాలు శుక్రవారం పల్లె సమక్షంలో టీడీపీలో చేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. వాస్తవానికి పై ఐదుగురూ టీడీపీ వారేనని, వారినే మళ్లీ అదే పార్టీలో చేర్చుకుని పల్లె దిగజారుడు రాజకీయాలు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నేతలు చెబుతున్నారు. ఈ విషయంపై వారు టీడీపీ నేతలకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నారు.

ఇఫ్తార్ విందు

నల్లచెరువు: అల్లుగుండు గ్రామంలో రహమనీయాలో మసీదులో మసీదు ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు ఆరగించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బట్టీ, హైదర్‌వలి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, జిలాన్, ఖాజా, మహేంద్ర, సుదర్శన్‌రెడ్డి, అక్బర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే



బత్తలపల్లిలోని క్రీస్తు ఆరాధన మందిరంలో సందేశం వినిపిస్తున్న పాస్టర్ పాల్‌రాజన్

ధర్మవరం అర్బన్: మార్కెట్‌వీధిలోని సీఎస్ఐ చర్చి, రైల్వేక్వార్టర్స్‌లోని ఆంధ్రూ చర్చి, లక్ష్మిచెన్నకేశవపురంలోని హోలిలైట్ చర్చి, రాజేంద్రనగర్‌లోని చర్చి, దుర్గానగర్‌లోని ఎల్ఇఎఫ్ చర్చి, నెహ్రూనగర్‌లోని షాలేము ప్రార్థన మందిరం, జోగోనికుంటలోని షిలోహు ఆరాధన మందిరం, పీఆర్‌టీవీధిలోని చర్చి, కొత్తపేటలోని చర్చి, లక్ష్మీనగర్‌లోని బేతేలు బాప్టిస్ట్ చర్చిలలో గుడ్ ఫ్రై డేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాస్టర్లు గుడ్ ఫ్రై డే ప్రాముఖ్యతను తెలియజేశారు. చిన్నారులు యేసు ప్రభువు పాటలకు నృత్యాలు చేసి అలరించారు.

తాడిమర్రి: స్థానిక సీఎస్ఐ, ఈసీఐ చర్చి, చిల్లకొండయ్యపల్లి, మరవపల్లి, నిడిగల్లు, పిన్నదరి, దాడితోట గ్రామాల్లోని చర్చిల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్లు బైబిల్‌ను చదివి వినిపించారు. స్థానిక సీఎస్ఐ చర్చిలో పాస్టర్ విజయ్ గుడ్ ఫ్రై డే ప్రాముఖ్యతను తెలియజేశారు.

ఓడీచెరువు: స్థానిక సీఐజీ చర్చిలో క్రైస్తవులు గుడ్ ఫ్రై డేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి జయానందం క్రీస్తు శిలువలో చివరిగా మాట్లాడిన ఏడు మాటలను ధ్యానించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రాజశేఖర్, రఘు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: గుడ్ ఫ్రై డేను శుక్రవారం మండలంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రీస్తు ఆరాధన మందిరంలో పాల్ రాజన్, ఎల్ఈఎఫ్ చర్చిలో సీహెచ్.పాల్, బెలివరో చర్చిలో వీటి.సుదర్శన్, భక్తిసింగ్ సంఘం చర్చిలో ప్రభాకర్, రక్షణ సంఘం చర్చిలో శాంతరాజ్, రివైవల్ చర్చిలో రూపానుహాసిని క్రీస్తు సందేశాన్ని వినిపించారు. మండలంలోని గుమ్మళ్లకుంట, తంబాపురం, సంగాల, నెత్తివారంపల్లి, ముష్టూరు, సంజీవపురం, మాల్యవంతం తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రై డే నిర్వహించారు.

